# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 188 పేజీలు - 8 ఆదివారం 01 జూన్ 2025


## 4న సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 31:** సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన జూన్ 4వ తేదీన ఉండనుంది. జూన్ 4వ తేదీన రావాలని సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లకు ఏఐసిసి అగ్రనేతలు సూచించినట్టుగా సమాచారం. అదేరోజు పిసిసి కార్యవర్గ కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లో మకాం వేసి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతో సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. దీంతోపాటు పార్టీ పదవులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ అవకాశం ఇస్తే బాగుంటుందో మీనాక్షి నటరాజన్ నియోజకవర్గాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే జూన్ 4వ తేదీన ఈ రెండు అంశాలు కొలిక్కి వస్తాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ



# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

☛పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి ☛కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి ☛తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన ☛అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 31:** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ–పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో

వివరాలు 2లో

## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా
# జవాబిచ్చాం

**తొలి అక్షరం/భోపాల్,మే 31:** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశ నాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని

వివరాలు 2లో

## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

- ఏడు మరణాలు నమోదు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 31:** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు

వివరాలు 2లో

## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

☛వారితో ప్రజలకు ఏం ఉపయోగం
☛కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
☛సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
☛మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్




**తొలి అక్షరం/కరీంనగర్,మే 31:** భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా–భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్–భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని

వివరాలు 2లో

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

☛తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
☛ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
☛ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే31:** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన

వివరాలు 2లో

## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

☛సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
☛ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
☛రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**తొలిఅక్షరం/న్యూఢిల్లీ,మే 31:** చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని..

వివరాలు 2లో



## మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

### ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం



## ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి
# కట్టుబడి ఉన్నాం

- ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి



**తొలి అక్షరం/భద్రాచలం,మే31:** ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుక బడిన వర్గాలను దృష్టిలో పెట్టు–కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు– కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎలాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహా రాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళ లో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహా రాష్ట్రలో 424, ఢిల్లీలా 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే.. ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరే షన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

### - అందాల కిరీటం దక్కించుకున్న థాయీ యువతి




**తొలి అక్షరం/హైదరాబాద్,మే31:** 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003, సెప్టెంబర్ 20వ తేదీన థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పొలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేస్తున్నారు.

## కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే31:**కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.



## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

## రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాల న్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఆర్ఎస్, బిజెపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని ఆపడానికి బిజెపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఆర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఆర్ఎస్ అడ్డుకున్నా బిజెపి ప్రస్థానం ఆగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజెపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రొడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరీష్ రావులు చార్ పత్తా అయితే కెసిఆర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్య లు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. ఆర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పోయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపొందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్య లని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడ తాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరి ంచాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

(మొదటి పేజీ తరువాయి)



పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురో గతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగా ల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు.

## జాగృతి సంస్థ.. తెలంగాణ ప్రజల గొంతుక: కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,మే31:** తెలంగాణ ప్రజల గొంతుక జాగృతి సంస్థ అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం బంజారాహిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి ప్రారంభించి 18 ఏళ్ల అయిందని.. మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితోనే తెలంగాణ జాగృతి సంస్థ పుట్టిందని చెప్పారు. యూఎస్ నుంచి వచ్చాక జయశంకర్ మాకు మార్గదర్శనం చేశారని తెలిపారు. ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నా.. ఏదో కొంత గ్యాప్ ఉందని%ౌ% ఆ గ్యాప్‌ను ఫిల్ చేయాలని జయశంకర్ తనకు సూచించారని ఆమె అన్నారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయని కవిత చెప్పారు. కాగా, ఇందిరాపార్క్ వద్ద ఉన్న తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని మూసివేసి.. బంజారాహిల్స్‌లోని తన ఇంటి సమీపంలోనే కవిత కొత్త ఆఫీస్ ను ప్రారంభించారు.

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,మే31:** ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లపై సర్వే పూర్తైందని తెలిపారు. స్థలాలు లేని వారు, స్థలాలు ఉన్న వారు ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని తెలిపారు. సన్న బియ్యం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక రాజీవ్ యువ వికాసం పథకానికి నగరంలో లక్షా 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపారు. రూ. 55 కోట్లతో వాటర్ డీసిల్టింగ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ తరపున మాన్ సూన్ టీ-మ్‌లు ఎప్పుడూ అందుబాటు-లో ఉంటున్నాయని చెప్పారు. 141 వాటర్ ల్యాగింగ్ పాయింట్లు- ఉన్నాయని.. గత పదేళ్లలో తాగునీటి కనెక్షన్లు 8 లక్షలు పెరిగినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణా నీటిని తీసుకొస్తున్నామన్నారు. ఎక్కువ వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకుంటు-న్న వారు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నోటిసులు జారీ చేసినట్లు- పేర్కొన్నారు. ఇక 300 గజాలపై ఉన్న ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల సమస్య వేధిస్తున్నా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు- మంత్రి తెలిపారు.

# ఘనంగా ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ

**● ఎవ్వరైనా గుడి నిర్మాణంలో మీ తోడ్పాటు అందించి విరాళాలు ఇవ్వచ్చు**




**తొలి అక్షరం/మరిపెడ మే 31:** ముదిరాజుల ఆత్మగౌరవం వారి కళ్ళలో ఆనందం నిండిన రోజు నేడు మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గ్రామస్తులందరూ మరియు ముఖ్యంగా పెద్దమ్మ తల్లినీ కుల దైవంగా భావించే ముదిరాజ్ బిడ్డలందరూ కలసి పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు గా గుండెపుడి గ్రామంలో గుడి కట్టాలి అని ఎంతో ఆశతో కోరికతో సంకల్పంతో ఉన్నారు ఒక మంచి పని చేద్దాం అంటే అన్ని ఊర్ల లాగానే గుండెపుడి గ్రామంలో కూడా కొంతమంది కట్టుదాం అంటే మరి కొంతమంది వద్దు అనేవారు ఎట్టకేలకు ఇప్పుడు అందరూ ఏకతాటిపైకి వచ్చి ముదిరాజుల కులదైవం అయినటువంటి పెద్దమ్మ తల్లి గుడి కట్టడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం ఎట్టి పరిస్థితిలోనూ కట్టాలి అని అండగా ఉంటామని ముందుకు రావడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజులు అదేవిధంగా గుండెపుడి గ్రామంలో కూడా అధిక సంఖ్యలో ఉన్నారు ఇంత జనం కలిగి కూడా గ్రామంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు లేదు అని ఇన్ని రోజులు బాధపడ్డారు నేడు ఆ బాధను తుడిచేసే రోజు వచ్చింది గుడికి సంబంధించి కట్టడానికి దాదాపుగా 15 లక్షల దాకా ఖర్చవుతుంది కాబట్టి దాతలు కూడా ఎవరైనా ముందుకు వచ్చి ఈ గుడికి సహాయ సహకారాలు అందించాలని ముదిరాజ్ పెద్దలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గుండెపుడి గ్రామ అన్ని పార్టీల నాయకులు మరియు ముదిరాజ్ కుల పెద్దలు సభ్యులు పాల్గొన్నారు

# విత్తన దుకాణాలపై పోలీసు వ్యవసాయ శాఖ సంయుక్త దాడులు

**● తనిఖీ చేసిన ఎస్సై సంతోష్ కుమార్ వ్యవసాయ అధికారి వీరా సింగ్**



**తొలి అక్షరం/మరిపెడ మే 31:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పలు విత్తన దుకాణాలపై పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. శనివారం వారు మండల కేంద్రంలోని సూర్య తేజ విత్తన దుకాణంపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి వీరసింగ్, ఎస్సై సంతోష్ కుమార్లు మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందియాలని కోరారు. రైతులకు పలు సూచనలు చేశారు.లైసెన్స్ ఉన్న దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాలు అవునో కాదు నిర్ధారించాలి. లూజ్ విత్తనాలు ఎవరు కూడా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రతి విత్తనానికి డీలర్లు వద్ద బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. విత్తన ప్యాకెట్టు కూడా పంట చివరి వరకు దాచుకోవాలని తెలిపారు. ఈ దారులలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి వీరా సింగ్,ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామ పంచాయతీ**
**ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన మహిళలు, నాయకులు**



**తొలి అక్షరం/నందిగామ, మే 31:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం నందిగామ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదవాడి సొంతింటి కల ఊహ గానే మిగల కుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని బాధ్యతగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని అన్నారు.త్వరలోనే మరి కొన్ని ఇండ్లు అదనంగా తీసుకొచ్చి అర్హులైన పేదలకు కానుకగా అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ,మాజీ ఎంపిటిసి శివశంకర్ గౌడ్,మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, ఎస్ బీ పల్లి ప్రభాకర్, మోత్కూల గూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్, మహేందర్, శంకరయ్య, హరీష్, నరేష్,నరసింహులు, సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఫోటోగ్రాఫర్, ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా,పాల్గొన్నారు.



# టియుడబ్ల్యూజే హెచ్ 143 రథోత్సవ సభకు తరలివెళ్లిన మహబూబాబాద్ విలేకరులు




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 31:** హైదరాబాదులో జరిగే టి యు డబ్ల్యూ జే హెచ్–143. స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న టీజేఎఫ్ రాజతోత్సవ సభకు మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి జర్నలిస్టు7లు భారీగా తరలి వెళ్లారు.తొలుత ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీంద్రరావు జెండా ఊపి,బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా రవీందర్రావు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సూచించారు. జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన తాము ఆదుకుంటానని హామీ ఇచ్చారు. హైదరాబాదుకు తరలి వెళ్లే వారిలో జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్ గాడి పెల్లి శేఖర్, పట్టణ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ కరుణాకర్, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్, ఏ వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, గుంటి శ్రీధర్, తోకల రామచందర్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి గౌస్ పాషా,దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్, సీతారాం, అంబాల కుమార్, తక్కలపల్లి శ్రీనివాస్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం క్రీడ వలన మానసిక స్థైర్యం పెరుగుతుంది: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● జూన్ 4వ తేదీన జరగబోతున్న చదరంగం పోటీల కరపత్రం విడుదల**

**● కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 31:** చదరంగం క్రీడ వల్ల బాల బాలికలలో మానసిక స్థైర్యం పెరుగుతుందని, తద్వారా బాల బాలికలు మానసికంగా ఎలాంటి పరిస్థితులైన తట్టుకోగలిగే శక్తి వస్తుందని, తద్వారా ఎలాంటి పోటీనైనా తట్టుకొని విద్యారంగంలో అభివృద్ధి చెందుతారని, ఎలాంటి పోటీ పరీక్షల కైనా భయపడకుండా సిద్ధపడతారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ పక్కన గల పతంజలి యోగా సెంటర్ లో నిర్వహించనున్న చదరంగం పోటీల కరపత్రాన్ని ఈరోజు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బాల బాలికలకు విద్యా పరంగా, క్రీడలపరంగా తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా చదరంగ పోటీల నిర్వాహకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారాలు అందజేస్తానని మాట ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైయస్సార్సీపి షాద్ నగర్ నియోజకవర్గ యువ నాయకుడు శీలం శ్రీనుకు ఆహ్వానం

**● జూన్ 4వ తేదీన నిర్వహించనున్న చదరంగం క్రీడా పోటీలకు ఆహ్వానించిన నిర్వాహకుడు వానరాశి జగన్**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 31:** జూన్ 4వ తేదీన స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డులో గల పతంజలి యోగా సెంటర్ లో నిర్వహించనున్న చదరంగం క్రీడా పోటీలకు షాద్ నగర్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువ నాయకుడు శీలం శ్రీను కు షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్, చదరంగం క్రీడా పోటీల నిర్వాహకుడు వాన రాశి జగన్ ఆహ్వానం అందించారు. యువ నాయకుడు శీలం శీను ఆహ్వానించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నాడు.

# గుట్టలో రాజమాత అహల్యబాయి హెూల్కర్ జయంతి ఉత్సవాలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శనివారం రోజున రాజమాత అహల్యబాయి హెూల్కర్ 300 జయంతి ఉత్సవాల సందర్భంగా యాదగిరిగుట్ట ఎమ్మార్వో ఆఫీసు నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు శోభాయాత్ర నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మరియు సీనియర్ నాయకులు దాసరి మల్లేశం, చందుపట్ల వెంకటేశ్వరరావు, అహల్యబాయి జిల్లా కమిటీ కన్వీనర్, కో కన్వీనర్, మహిళా సోదరీమణులు పాల్గొని అహల్యబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి, హారతులు పట్టి ఆమె జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.






# మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను పరామర్శించిన మరిపెడ విలేకరులు

**తొలి అక్షరం/మరిపెడ మే 31:** మోకాలి నొప్పితో కొద్ది రోజులుగా బాధపడుతు ఆపరేషన్ చేపించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ను హైదరాబాద్ సోమాజిగూడలో వారి స్వగృహంలో డోర్నకల్ నియోజకవర్గ,మరిపెడ మండల విలేకరులు కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని కోరారు..ఈ పరామర్శ కార్యక్రమంలో విలేకరులు గండి విష్ణు, అనంత రాములు,మూడవత్ రవి, కారంపూరి వెంకటేశ్వర్లు,సతీష్, కపిల్,శ్రీశైలం,ఉప్పలయ,రవి నాయక్ పాల్గొన్నారు.


# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన సొంటి రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 31:** వరంగల్ జిల్లా నర్సంపేటలోని ముతాజిపేట గ్రామంలో నెక్కొండ మండలానికి చెందిన ఎస్సార్ ప్రింటర్ ఎర్రబెల్లి సంపత్ రావు తల్లి ఎర్రబెల్లి సోమక్క, అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట నియోజవర్గం టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, బండి శివకుమార్, వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ డబ్ల్యు ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల రెవెన్యూ సదస్సుల వివరాలు

**- రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్**



**తొలి అక్షరం/రామన్నపేట మే 31:** రామన్నపేట మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల వివరాలు తేదీ 3.6.2025 నుండి 17.6.2025 వరకు జరుగును. సంబంధిత రెవెన్యూ గ్రామపంచాయతీలలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇట్టి ప్రోగ్రాం నిర్వహించబడును. తాసిల్దారు నాయబ్ తహసిల్దారు రెండు టీములుగా మండలంలో నిర్వహించెదరు. అని రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ పత్రిక ప్రకటనలో తెలిపినారు.

# నాబి శిలా బొడ్రాయి పండుగ తృతీయ సంవత్సర వార్షికోత్సవం




**తొలి అక్షరం/రామన్నపేట మే 31:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు మామిడి పద్మా రెడ్డి మామిండ్ల అశోక్ తో లుపు నూరి చంద్రశేఖర్ గునుగుంట సత్తయ్య ఉడతల శ్రీనివాస్ కోనూరు రవికుమార్ ఉయ్యాల లక్ష్మీనరసు పాండు రెడ్డి పులిపాలిపురం నాగార్జున కొనూరు భాస్కర్ 1 ఉప్పలయ్య ఉమాపతి మహేష్ మాటూరు నరేందర్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యాదాసు యాదయ్యమామిండ్ల కుమార్ ఏలూరు రవి తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీలో చీలిక అనేది అసంభవం.. ఎందుకంటే అక్కడ ఉన్నది కెసిఆర్..!!

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** కెసిఆర్ పని ఐపోయింది కెసిఆర్ పార్టీ కనుమరుగు కానుంది అని ఎన్నోసార్లు ప్రత్యర్థులు పండగలు చేసుకునే లోపే వారి ఆనందాన్ని క్షణ కాలం కూడా ఉంచకుండా తిరిగి పుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు..తనంతటి రాజకీయ దిగ్గజమే లేదు అని విర్రవీగి ఏదో పీకుదాం అని అనుకున్న బాబుని రాత్రికి రాత్రి కరకట్టకు పారిపోయేలా చేసిన మొనగాడు కెసిఆర్..బిజెపి అధికారంలో లేని రాష్ట్రాలలో ప్రభుత్వాలను కూల్చే పనిలో ఉన్న దేశంలోనే బిజెపి టాప్ 3 నేతల్లో ఒకరైన బీఎల్ సంతోష్ ను ఆధారాలతో సహా టచ్ చేసి మోదీకే నిద్ర లేకుండా చేసిన ఘనుడు కెసిఆర్..1.2 ఓట్ల శాతంతో మాత్రమే కెసిఆర్ అధికారాన్ని కోల్పోయారు...తిరిగి అధికారంలోకి ఎలా రావాలో ఆయనకు తెలుసు... కవిత ఇష్యూని హైప్ చేసి ఏదో సాధిస్తున్నామనే భ్రమలో ఉన్న పచ్చ పిచ్చి మీడియా సన్నాసుల్లారా.. ఒక్కటి గుర్తు పెట్టుకోండి సాధారణంగా ఎక్కడైనా తండ్రికి కొడుకుకు మధ్య గ్యాప్ వస్తుందేమో కానీతండ్రికి - కూతురుకి మధ్య గ్యాప్ రావడం అనేది అసంభవం అని గుర్తెరిగితే మంచిది..!!అంటున్న యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

## దుర్గమ్మ పెద్దమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసాపురం గ్రామంలో దుర్గమ్మ, పెద్దమ్మ అమ్మవార్ల పండుగ ఉత్సవాల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవ్య శోభన్ బాబు,బిఆర్ఎస్ నాయకులు రమనర్సయ్య , గ్రామ నాయకులు,పాల్గొన్నారు.


## పత్తి వెంకటేష్‌ని పరామర్శించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** ఇటీవల అనారోగ్యానికిగురై చికిత్స అనంతరం తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆలేరు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ పత్తి వెంకటేష్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని అండగ ఉంటామని తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వాస్పరి శంకరయ్య, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్గా ఏ భాస్కరరావు నియామకం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లాలో మొన్నటి వరకు యాదగిరి గుట్ట దేవస్థానంలో (ఈవో )సేవలు అందించిన ఏ . భాస్కరరావుని జిల్లా ఆడీషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ప్రభుత్వం నియమి ంచింది . గతంలో భువనగిరి ,ఆర్డీవో గా , జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించి , యాదగిరి గుట్ట దేవస్థానం ఈవోగా బదిలీపై వెళ్లి తిరిగి జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీసు )గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .



## కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కలకు సహకారం అవుతుంది

- పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మే 31:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు.దీక్షకుంట్ల గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే గేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్ చౌహన్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ,కుసుమ చెన్నకేశవులు, ఆవుల శ్రీనివాస్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్,బోడ శ్రీకాంత్, దీక్షకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెర్గు కుమార్, స్వామి, నాయకులు పులి నవీన్,చీర కిరణ్, రావులపల్లి రాజు కుమార్ , ధోనికెన సూరయ్య, గంధం రాంబాబు,బుడిగ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం: ఎంఎల్ హెచ్ పి అంజలి



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 31:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వల్ల కలిగే నష్టాలు మరియు వర్షకాలంలో వచ్చే వ్యాధులు గురించి ప్రజలకు కౌసల్యాదేవిపల్లి పల్లెదవకన ఎం ఎల్ హెచ్ పి వైద్యురాలు అంజలి వివరించడం జరిగింది ఆమె తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ హెల్త్ అసెంబ్లీ డబ్లూహెచ్ఎ 40.38 తీర్మానాన్ని ఆమోదించింది. ఏప్రిల్ 7, 1988ని ప్రపంచ ధూమపాన నిరోధక దినంగా పాటించాలని పిలుపునివ్వడం జరిగింది. పొగాకు అంటే సిగరెట్లు, చుట్టలు, బీడీలే కాదు. గుట్కా, ఖైనీ, జల్దా వంటివి కూడా. ఇవి కూడా పొగాకు కిందకే వస్తాయి. అవి వాడిన మరుక్షణం నుంచే అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది.పొగలోని నికొటిన్ మనల్ని వీటికి బానిస చేస్తుంది. పొగాకు తాగటం వల్ల ఊపిరితిత్తులు, గుండె జబ్బులు రకరకాల క్యాన్సర్లు వచ్చే అవకాశాలు ఎక్కువ. రోజుకు 20 సిగరేట్లు తాగే వారితో పోలిస్తే ఒకటి, రెండు తాగిన వారికి గుండె పోటు వచ్చే అవకాశం 40-50 శాతం ఉంటుంది. పొగ తాగినప్పుడు మన శరీరంలో అడ్రినలిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. ఇది ఒక్కసారిగా రక్తం గడ్డలు కట్టేలా చేస్తుంది. పొగ తాగే వారి జీవిత కాలం పదేళ్లు తగ్గుతుంది.పొగాకు వల్ల రక్త నాళాలు సంకోచించి, తాత్కాలికంగా రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంది. తక్కువ నికొటిన్ గల సిగరేట్లు, చుట్టలు, బీడీలు కూడా ప్రమాదకరమే. కాగా పొగాకు మానేసిన ఐదేళ్లకు గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. సిగరేట్లు మానలేని వారు నికొటిన్ ప్యాచ్‌లు వాడితే ప్రయోజనం ఉంటుంది. పొగాకు ఊపిరితిత్తులపై నేరుగా ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల దీర్ఘకాల లంగ్స్ సమస్య సీవోపీడీకి (క్రానిక్ అబ్‌స్ట్రక్టిన్ పల్మానరీ డిసీజ్)కు దారి తీయొచ్చు. గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు.పద్మ సంతోష్ అమ్మ ఆశా వర్కర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఆవరణలో పొగాకు వ్యతిరేక దినోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి జి సబిత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాదికార సంస్థ, న్యాయ విజ్ఞాన వేదిక సమన్వయంతో రామన్నపేట మండల కేంద్రము గ్రామ పంచాయితీ ఆవరణలో " పొగాకు వ్యతిరేక దినోత్సవం" (నో టోబాకో డే)సంధర్భంగా ఎంఎల్ఎస్సీ రామన్నపేట కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి జీ సబిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగటం వలన ఇతరుల ప్రాణాలకు హాని కలిగిస్తుంది. అలాగే గుట్కా హుక్కా, సిగార్ పాన్ మసాలా వంటి మాదకద్రవ్యాల వల్ల క్యాన్సర్ కు దారితీస్తుంది .కావున భూమ్మీద ఉన్న అన్ని జీవరాశుల్లో మనిషి అత్యంత తెలివైన జీవి కాబట్టి విజ్ఞత, విచక్షణ, సంస్కారంతో ఆలోచించి పొగాకు వాడటం క్యాన్సర్ కు దారితీస్తుంది అని సమాజంలో ప్రతి పౌరుడు ఇతరులకు అవగాహన కల్పించాలని అన్నారు.మరియు వేదిక మీద ఉన్న పెద్దలతో హాజరైన ప్రముఖులతో భవిష్యత్లో పొగాకు, గుట్కా, హుక్కా, సిగరేట్ వంటి నికోటిన్ పదార్థాల జోలికి వెళ్లనని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు మరియు పోలీస్ సిబ్బంది , గవర్నమెంట్ అనిస్తీసియా డాక్టర్ దేవేందర్ , బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఏంఎ మజీద్, మరియు లాయర్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఇతర సిబ్బంది "మండల లీగల్ సర్వీస్ అథారిటీ "రామన్నపేట ప్యారా లీగల్ వాలంటీర్లు కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్యులు పాల్గొన్నారు.



## సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే 31:** జూన్ 9,10,11న యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి శిక్షణా తరగతుల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ నిత్యం ప్రజాసమస్యలపై పోరాడుతూ సిపిఎం ముందుకు పోతున్న జిల్లా, మండల స్థాయి నాయకులలో మరింత సైద్ధాంతిక శక్తిని పెంచేందుకు, సమస్యలు అధ్యయనం చేసేందుకు రాజకీయ శిక్షణా తరగతులు ఉపయోగపడను న్నాయన్నారు. ప్రభుత్వం అవలంబించే సంక్షేమ పథకాల్లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువవికాసం అందజేయాలని అన్నారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామ్మన్నారు. ఈ కార్యక్రమలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్,కందుల హనుమంతు, మండల నాయకులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, నాగటి ఉపేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాయకులు శాంగొండ వెంకటేశ్వర్లు,బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని రామచంద్రం,నాగటి లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రులు జీవనాధారం చేపల వేట



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** గంగపుత్రులు కాలాలు మారిపోయినా తరతరాలుగా నీటిలోపల బతికే చేపలపై జీవనాధారం సాగిస్తూ బత్రుకుతున్న గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! సముద్రపు నీటిలో ఉప్పెనలా పొంగిన అలలను దాటుకుంటూ పడువ పై బత్రుకుబండి సాగిస్తూ మదివిప్పి చెప్పలేని మౌన ఘోషను భరిస్తూ... గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! సముద్రంలో రోజుల తరబడి పడవలో వేచిచూస్తు వలల్లో చేపలను చూడగానేఅన్ని రోజులు కుటుంబ సభ్యులకు దూరమున్న విషయం మరచిపోయిన గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! కడలి ఆటుపోటులను తట్టుకుంటూ ఆకలి కేకలను కడుపులో దాచుకొని చేపలను పట్టుకున్న కూడ దళారులు చెప్పిన రేటుకే అమ్ముకొంటున్న...గంగపుత్రుల చిరునవ్వు వెనుక బాధలు గమనించారా..! గంగపుత్రుల కుటుంబాలు అన్ని సంతోషంగా ఉండాలని వారికి మంచి రోజులు రావాలని కోరుకుంటూ...ఉన్నాను అంటున్న కవయిత్రి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి.


## పలు కుటుంబాలను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కొత్తపల్లి పెంటయ్య మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఇటీవల కాలుకి గాయం అవడంతో శాస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న చెన్నూరు నరసింహని మరియు కిడ్నీ స్టోన్స్ ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సుంకరి సురేందర్ ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు బీసీ చందర్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పర్శరాములు, నర్సింహా, కనకయ్య, శ్రీను, సురేందర్, జానీ,టీఆర్ఎస్వీ సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన బిటియుడబ్ల్యు జే హెచ్ 143 యూనియన్ బాధ్యులు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 31:** మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఇటీవల మోకాలకు శాస్త్ర చికిత్స చేయించూకొని హైదరాబాదులో వారి స్వగృహానికి విచ్చేసినందున శనివారం టి యు డబ్ల్యు జే హెచ్ 143 యూనియన్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య , కో కన్వీనర్ గాడి పెళ్లి శేఖర్, పట్టణ అధ్యక్షులు అనుమాండ్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సత్యవతి రాథోడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్ కరుణాకర్, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్, ఏ వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, గుంటి శ్రీధర్, తోకల రామచందర్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి గౌస్ పాషా,దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్, సీతారాం, అంబాల కుమార్, తక్కలపల్లి శ్రీనివాస్,మనోహర్ మాదాస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాలి

**● ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు మండల కేంద్రంలోని స్థానిక పాల శీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, సాధించుకున్న తెలంగాణలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి గ్రామంలో, మండల, పట్టణ కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేస్తూ ఘనంగా నివాళులర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మాజీ సీఎం కేసీఆర్ సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆంధ్ర పాలకులతో నష్టపోయిన తెలంగాణకు గత పది సంవత్సరాల కాలంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సాగు, తాగు నీరు పితామహుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, మోటకొండూరు మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, గుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మిడి రాంరెడ్డి, కొలుపుల హరినాథ్, కోటగిరి పాండరి, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, కొరుకొప్పుల కిష్టయ్య, గవ్వల నర్సింహులు, రచ్చ రామ్ నరస య్య, జూకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, ఐలా కృష్ణ, సిరిగిరి విద్యాసాగర్, యాదయ్య పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కోసం షెడ్యూల్డ్ కులముల విద్యార్థుల నుండి ధరఖాస్తుల స్వీకరణ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో 31:** 2025-26 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పథకం క్రింద 1 వతరగతి మరియు 5 వతరగతిలో ప్రవేశము కల్పించుటకు గాను ఈజిల్లాకు 1వతరగతికి (47) సీట్లు మరియు 5వ తరగతికి (50) సీట్లు కేటాయించబడినవి. కావున షెడ్యూల్డ్ కులమునకు చెందిన విద్యార్థిని/ విద్యార్థులు తేది: 02.06.2025 నుండి 16.06.2025 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టిన తేది ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పోరేషన్ / మున్సిపల్ బోర్డు/ తహసిల్దార్ గారి ద్వారా జారిచేయబడినది)విద్యార్హత వయస్సు: 1) 1వ తరగతికి (తేదీ: 01.09.2019 నుండి 31.08.2020 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులు ) 2) 5వ తరగతికి (తేదీ: 01.09.2015 నుండి 31.08.2016 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులు)గమనిక: ఒక కుటుంబములోఒక విద్యార్థిని/ విద్యార్థికి మాత్రమే ఈపథకము క్రింద అర్హులు. (ఒక కుటుంబంలో ఒకవిద్యార్థి / విద్యార్థిని ఈ స్కీం క్రింద చదివినచో ఇంకొకరికి అప్లై చేయకూడదు) ధరఖాస్తు చేసుకొనుటకు కావలిసిన పత్రములు:1) ఆధార్ కార్డ్2) ఒరిజినల్ ఆదాయ సర్టిఫికేట్ (గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1,50,000/-లు, పట్టణ ప్రాంతం వారికి రూ. 2,00, 000/-)3) కులము సర్టిఫికేట్4) రేషన్ కార్డ్5) స్టడీ సర్టిఫికేట్6) నివాసం సర్టిఫికేట్7) అనాధ పిల్లలు అయినచో తల్లిదండ్రుల మరణ వివరములు (సంబంధిత పత్రము జతపరచవలెను)8) జోగిని వెట్టిచాకిరి పిల్లలు అయినచో ధృవీకరణ పత్రము ప్రొసిడింగ్ నెంబర్ జతపరచవలెనని దరఖాస్తు ఫారములు కొరకు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండవఅంతస్తు (రూమ్. నెం.17) నందు సంప్రదించగలరన్నారు.

## శ్రీనివాసపురంలో అమ్మవార్లను దర్శించుకున్న ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో జరుగుతున్న దుర్గామాత, పెద్దమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ, మాతమ్మ మరియు నాభీశిల పండుగల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, గవ్వల నరసింహ, మహేందర్ రెడ్డి, సాగర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తేది. 02.6.2025 నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో జూన్ 2న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరగదని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యా దులు ఇచ్చేందుకు రావద్దని పత్రికల కు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.



## జర్నలిస్టుల సమస్యలపై పోరాడుదాం

**● జూన్లో జరిగే ఐఎఫ్డబ్ల్యుజే జాతీయ మహాసభను జయప్రదం చేద్దాం**

**● టిజెయు రాష్ట్ర కార్యదర్శి దశరథ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ అన్నారు.శనివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ నెలలో హైదరాబాదులో జరిగే ఐఎఫ్డబ్ల్యూజె జాతీయ సమావేశాల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కోశాధికారి భైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి శంకుస్థాపన

**● ఆలయ దాతలు గడ్డం రంగారెడ్డి తనయులు వెంకట్ రెడ్డి బ్రదర్స్**

**తొలి అక్షరం/మరిపెడ మే31:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపూడి గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయం వాళ్ల నాన్న తాత గడ్డం ఆబి రెడ్డి గారు నిర్మించిన ముత్యాలమ్మ గుడి ఇప్పుడు శిథిలావస్థకు చేరుకోగా వారి వారసులు ముత్యాలమ్మ గుడి కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గడ్డం వెంకటరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, దామోదర్ రెడ్డిలు మాట్లాడుతూ వారి తాతగారు కట్టిన గుడి శిథిలావస్థలో ఉన్న ముత్యాలమ్మ ఆలయం చూసి జీర్ణించుకోలేకపోయారు. గత సంవత్సరం లో మూడాలు ఉన్నందువలన ముత్యాలమ్మ దేవాలయానికి శంకుస్థాపన చేయలేదు. దీంతో శనివారం మూల సామ్రాట్ విగ్రహాన్ని ప్రతిష్టింప చేశారు. అనంతరం త్వరలోనే ముత్యాలమ్మ దేవాలయం పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో గ్రామ ప్రజలందరికీ ముత్యాలమ్మ పండగను ఘనంగా నిర్వహించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బోడపట్ల సుధాకర్ గాయం జగదీశ్వర్ సూరబోయిన ఉప్పలయ్య కోట వెంకటరెడ్డి గంట్ల పాపిరెడ్డి రేఖ శ్రీనివాస్ ఓరా బాబు గడ్డం వెంకన్న పసునుంటి మల్లారెడ్డి సోమలింగం పెద్దపులి శ్రీను తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.







## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**- కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందచేత**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి, మోదుగుబావిగూడెం గ్రామాల్లో మృతిచెందిన మచ్చ ఇస్తారి, అక్కెనపల్లి రామక్క కుటుంబాలకు 5 వేల చొప్పున ఇరుకుటుంబాలకు10వేలు ఆర్థిక సహాయం కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదిప్ రెడ్డి సహకారంతో ఆయాగ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందచేసారు. ఈ కార్యక్రమంలో మేడి వెంకన్న, కట్టేకోల శ్రీహరి, నాయకులు సుంకిశాల ఎల్లయ్య, బబ్బూరి రమేష్ గౌడ్, బబ్బూరి రాములు, దంతూరి వెంకటేశం, దంతూరి యాదగిరి, పంది పెంటయ్య, నిమ్మల అశోక్ రెడ్డి, నిమ్మల మోహన్ రెడ్డి, బత్తిని వెంకటేష్, బీసు యాకు, వంగాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## టిజేఎఫ్ రజతోత్సవ సభకు తరలి వెళ్ళిన జర్నలిస్టులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం శనివారం రోజున హైదరాబాదులోని జలవిహార్ లో జరిగిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 సంవత్సరాల వేడుకలలో భాగంగా నిర్వహించిన సభకు ఆత్మకూరు (ఎం) మండల జర్నలిస్టులు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ( H-143) మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు రేగోటీ పాండు రంగం నేత, చెరుకు మల్లేష్ గౌడ్, లోడీ భాస్కర్ గౌడ్, కడిగళ్ళ వెంకటేష్,మల్లం నవీన్, గాడిపల్లి ఉదయ్ కుమార్ నేత,మామిడి ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే డా"మురళి నాయక్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో 31:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని మండలల (మహబూబాబాద్, నెల్లికుదురు,ఇనగుర్తి, కేసముద్రం,గూడూరు) 194 లబ్ధిదారులకు సుమారు 1.కోటి 95 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే డాఎమురళీ నాయక్ పంపిణీ చేశారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**తొలి అక్షరం/సంగారెడ్డి మే 31 :** సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి నివాస ఆవరణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సదాశివపేట మండలానికి ఇరవై రెండు, సదాశివపేట టౌన్ కు పన్నెండు చెక్కులు,మొత్తం ముప్పై నాలుగు మందికి రూ. 906000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, సుధీర్ రెడ్డి, PACS చైర్మన్ రత్నాకర్, పట్టణ కార్యదర్శి వీరేశం, విద్యాసాగర్ రెడ్డి, ఖలీం పాటిల్, నసీర్, నరేష్, సాయి , బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**తొలి అక్షరం/గంగాధర, మే 31:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందించిన నిధులతో గంగాధర మండలంలో వివిధ గ్రామాలలో CC రోడ్డు పనులు రూ.2 కోట్ల 53 లక్షల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరియు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు





**తొలి అక్షరం/హనుమకొండ, మే 31:** క్రైమ్స్ డీసీపీ జనార్ధన్ నేటి తరం పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచెదరు అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. శనివారం డీసీపీ గా పదవీ విరమణ చేస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీ బి.జనార్ధన్ నీ ఎర్రగట్టు గుట్ట KLN గార్డెన్స్ నందు ఘనంగా శాలువాతో సత్కరించి బుద్ధుడి జ్ఞాపికను అందజేశారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఎస్.ఐ పోలీస్ శాఖలో చేరి నేడు డీసీపీ హెూదా పదవీవిరమణ చేస్తూ, ఎన్నో విభాగాల్లో పనిచేసి క్లిష్టమైన కేసులను పరిష్కరించి.. నేటి తరం పోలీసులు డీసీపీ జనార్దన్ ఆదర్శంగా నియమన్నారు. ఈ కార్యక్రమంలో టీ-పీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇంతియాజ్, వీసం సురేందర్ రెడ్డి, రిటైర్ పోలీస్ మిత్రులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ 1 ఉత్తమ ఉద్యోగులు

**తొలి అక్షరం/గోదావరిఖని: మే 31:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిం గరేణి రామగుండం 1 ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా బొడ్డు సత్యనారాయణ, హెడ్ ఓవర్ మెన్‌జీడీకే 2, 2ఏ, కొత్వల లక్ష్మయ్య కన్వేర్ ఆపరేటర్ జీడీకే 1 సిఎస్పి లను శనివారం యాజమాన్యం ప్రకటించింది. ఆర్జీ వన్ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ఏరియా జిఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా సన్మాన అందుకోనున్నారు.





# వెల్మజాలలో నోటొబాకోడే కార్యక్రమం నిర్వహించిన ప్యారా లీగల్ వాలంటీర్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రోజు మండల న్యాయ సేవ సంస్థ ఆలేరు ఆధ్వర్యంలో గుండాల మండలం వెల్మజాల గ్రామంలో 'నో టొబాకో డే 'కార్యక్రమంలో ప్యారాలిగల్ వాలంటీర్ నీరటి పురుషోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వినియోగం వివిధ రకాలుగా ఉంటుంది అని సిగరెట్, బీడీ,చుట్ట,హుక్కా, పైప్ , వేపింగ్ , లాంటివి పొగపీల్చేవి వీటికి తోడు జర్దా, ఖైని, నమేలే వాటి ద్వారా పొగాకులో ఉండే పోలోనియం, బెంజిన్ ,ఫార్మాలిడిహైడ్, వినైల్ క్లోరైడ్ ,విష పదార్థాల ద్వారా మానవుని మనుగడకే ప్రమాదంగా మారింది. ఇవే కాకుండా ఎన్నో రకాల క్యాన్సర్లు వస్తున్నాయి. నోటి ద్వారా పొగ పీల్చే పొగాకు తోటి నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ,వచ్చే అవకాశం ఉంది . పెద్ద పేగు క్యాన్సర్, బ్లాడర్ క్యాన్సర్, వచ్చే అవకాశం ఉంది. కాబట్టి పొగాకు త్రాగడం హానికరం. ఇవే కాకుండా గుండెపోటు, రక్తపోటు, పక్షవాతం, మధుమేహం, వచ్చేలా చేస్తుంది. పొగాకు తాగే వారికే కాకుండా, పక్కన ఉన్నవారికి కూడా సంక్రమిస్తుంది . పొగ పీల్చడం ద్వారా పళ్ళు ,గోళ్ళు పచ్చ పడతాయి. కాబట్టి పొగాకును నివారించాలి అని తెలుపుతూ పరిశోధనలో పొగాకు స్మోకింగ్, వల్ల ప్రతి ఏడాది దాదాపుగా 34



వేల మంది ఊపిరితిత్తుల క్యాన్సర్ తోను, 46 వేల మంది గుండె జబ్బులతోనూ, మృత్యువాత పడుతున్నారని తేలింది .ఇవే కాకుండా పొగ తాగని ఇతర కుటుంబ సభ్యులకు కూడా అస్తమా, నిమోనియా, తలనొప్పి, దగ్గు, వంటి అనారోగ్యాలు కలుగుతున్నాయి అని స్పష్టమైంది. కాబట్టి పొగ తాగకూడదు, పీల్చకూడదు. సిగరెట్ ,చుట్ట ,బీడీ, ఆషికి, గుట్కా, తంబాకు ,జోడబాయ్, మానివేసి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, అని అవగాహన కల్పించుట జరిగింది అని అన్నారు. అందుకే ఈరోజు నుంచి పొగ తాగడమే కాదు పొగాకును ఏ రూపంలో వినియోగిస్తున్న మానేయటమే మంచిదని తెలియజేయడం



జరిగింది.మహిళా సంఘ సభ్యులు సంధ్యారాణి, మమత ,ధనలక్ష్మి, రేణుక, జయమ్మ ,వినోద, మాధవి, రజిని ,పుష్ప ,పావని ,సుజాత, మాలతి ,అరుణ, బాలమ్మ, కౌసల్య ,భాగ్య ,సువర్ణ ,స్వప్న, దేవమణి ,కావ్య శ్రీ ,మంజుల, ముత్తయ్య ,యాదయ్య, లింగయ్య ,అంజయ్య ,ప్రశాంత్, రాములు, వివిధ గ్రామాల ప్రజలుపాల్గొని ర్యాలీ తీస్తూ పొగాకు వద్దు- ఆరోగ్యమే ముద్దు .ఆరోగ్యమును కాపాడుకుందాం -ఆస్కి గుట్కా అసలే వద్దు ,పండ్లు పలాలే ముద్దు .పొగ తాగరాదు- ఆరోగ్యమును పాడు చేసుకోరాదు. పొగాకు దూరంగా ఉండు ,ఆరోగ్యానికి దగ్గరుండు .అనే నినాదంతో ఊరంతా ర్యాలీతో తిరుగుతూ ప్రజలందరికీ అవగాహన కల్పించటం జరిగింది అని అన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 31:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వరల్డ్ నో టొబాకో డే (డబ్ల్యూ ఎన్ టి డి)ని ఏటా మే 31న జరుపుకుంటామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానము లో మార్పుల చేయడం కోసం మరియు పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనం మరియు భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేసి, పొగాకు మహమ్మారి, దాని వలన సంభవించే నివారించదగిన మరణాలు, పొగాకు ఉత్పత్తులను వాడడం ద్వారా వచ్చే వ్యాధులపైన దృష్టిని కేంద్రీకరించింది.ఒక దేశం యొక్క పొగాకుకు సంబంధించిన ప్రస్తుత భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా ఈ రోజు ఒక ప్రత్యేకత గా ఉపయోగించబడుతుంది. ఉదాహరణకు పొగాకు వినియోగంలో భారతదేశం 275 మిలియన్ల పొగాకు వినియోగదారులతో ప్రపంచంలో అత్యధిక స్థాయిలో ఉంది. దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం ధూమపాన విరమణ హెల్ప్‌లైన్ ను కూడా ప్రారంభించింది.పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని, దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందని, కాని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు,మధుమేహం, ఇతరములు 30 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడిల మరణాలలో 14% పొగాకు కారణంగా ఉంటున్నాయి. ఈ దృష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ " మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలు" ప్రపంచ




పొగాకు వ్యతిరేక దినోత్సవం 31-05-2025.పొగాకును ఉపయోగించడం వలన ప్రపంచవ్యాప్తంగా దాని వినియోగదారులలో సగం మందిని చంపుతుంది, దీని ఫలితంగా ప్రతి సంవత్సరం 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 7 మిలియన్లకు పైగా మరణాలు నేరుగా పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. అయితే దాదాపు 1.2 మిలియన్ మరణాలు ధూమపానం చేయనివారు సెకండ్ హ్యాండ్ పొగకు గురికావడం వల్ల సంభవిస్తాయి. 80% పొగాకు వినియోగదారులు తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, ఇక్కడ పొగాకు సంబంధిత అనారోగ్యం,మరణాల భారం ఎక్కువగా ఉంటుంది. అన్ని రకాల పొగాకులు ఆరోగ్యానికి హానికరం, సిగరెట్, ధూమపానం అనేది ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకం యొక్క అత్యంత సాధారణ రూపం, అయితే వాటర్ పైప్ పొగాకు, పొగలేని పొగాకు వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఆరోగ్య ప్రమాదాలకు దోహదం చేస్తాయి.ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది.జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం.పోలీసు శాఖతో సమన్వయంతో కోప్టా (సిగరెట్ అండ్ అదర్ టోబాకో ప్రాడక్ట్ ఆక్ట్ ) 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం , సెక్షన్ 4 (బహిరంగ ప్రదేశాలలో ధూమపాన నిషేధం) మరియు సెక్షన్ 6 (విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం %ఉ% పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం) 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు మరియు చట్టం యొక్క సెక్షన్ 7




(చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం) చేయడం. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించిన అవగాహనను గణనీయంగా పెంచుతాయి. పొగాకు మహమ్మారిని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి మరియు పాలసీ అమలును తెలియజేయడానికి నిఘా చాలా కీలకం. పొగాకు పైన పన్నులు వేయడం అనేది అభినందనీయమైనది ,అయితే వాటి అమలు ప్రపంచవ్యాప్తంగా మారుతూ ఉంటుంది. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాలు,కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను గురించి సమాచారాన్ని ప్రజాలలోకి విరివిగా తీసుకెళ్లవలిసిన ఆవశ్యకత చాలావుంది అని పేర్కొన్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ: పొగాకు ఉత్పత్తులను మానివేయాలనుకునే పొగాకు వినియోగదారులకు కౌన్సెలింగ్, హెల్ప్ లైన్‌లు మరియు అవగాహన కార్యక్రమములు నిర్వహించాలని, అవగాహన పెంచడానికి, పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి పాఠశాలలు, కార్యాలయాలు, కమ్యూనిటీ సంస్థలతో కలిసి పని చేయాలని, పొగాకు రహిత భవిష్యత్తును సృష్టించడంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్‌ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ఆఫీసర్స్, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆరోగ్య విద్య బోధకులు కెవి రాజు,పురుషోత్తం, శారద, ఆశ నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, డిడిఎం సోమిత్, రాజ్ కుమార్, ఎర్లీ కంప్యూటర్ అరుణ్,మనోహర్, టీవీ కో ఆర్డి నేటర్‌నీలిమ శ్వేత,అశోక్,అరుణ్, ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలడుగు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మోత్కూర్ ఆర్.ఐ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ కుల మత జాతి లింగ విభేదాలు చూపారాదని అంటరానితనం అస్పృష్యాలు ఎస్సి ఎస్టిలపై ఎవరైనా చూపినట్లు అయితే చట్టపరమైన చర్యలు ఎదుర్కొంటారని తెలియచేస్తూ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కోసం జిల్లా కలెక్టరెట్లో అర్హత ఉన్నవాళ్ల పిల్లలకోసం అప్లికేషన్ చేసుకోవాలని దయచేసి అధికారుల పేరు చెప్పి డబ్బులు వసుళ్లు చేసే పైరవి వాళ్లకు దారి ఖర్చుల పేరుతో డబ్బులు వసూళ్లు చేసే వారికి ఒక్కరూపాయి ఎవ్వరికి ఇవ్వాల్సిన అవసరం లేదని స్వయానా మీరే వెళ్లి అప్లికేషన్ చేసుకోవచ్చు అంటూ ప్రభుత్వలు ఎస్సి ఎస్టీలకు కల్పించే ప్రతి ఒక్క అవకాశాలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.మోత్కూర్ ఎస్.ఐ నాగరాజు, మోత్కూర్ పిహెచ్సీ హేమంత్, ఏవో కీర్తి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచట్లు, గ్రామస్తులు ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, కొంగరి బాలరాజ్, చెంద్రయ్య, ప్రశాంత్, క్రిష్ణా మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## రైతంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులు అందించాలి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్)జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు జన్నె మల్లేష్ అధ్యక్షతన సంస్థన్ నారాయణపురం మండలం, లచ్చమ్మ గూడెం గ్రామంలో జరిగింది.ఈ సమావేశానికి ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి అనంతరెడ్డి హాజరై మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు సరిపడ అన్ని రకాల ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు,కల్తీ ఎరువులు అరికట్టి,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కల్తీ విత్తనాలు వాడటం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలియజేశారు. అలాగే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై రైతాంగానికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి వాస్పరి బాల మల్లేష్, జిల్లా కోశాధికారి కొత్తపేట చంద్రయ్య, జిల్లా నాయకులు బొడ్డు అబ్బయ్య,పంగ రవిలు పాల్గొన్నారు.



# భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం, గ్రామసభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**● ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ● వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి, జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**







**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 31:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై గ్రామ రెవెన్యూ సభలు, దరఖాస్తుల స్వీకరణ, నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలనీ,ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అన్నారు శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ కృష్ణవేణి, లతో కలిసి జిల్లాలోని తహసిల్దారులతో రెవెన్యూ గ్రామసభల నిర్వహణ, రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు, వన మహోత్సవం లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు న్యాయమైన, వేగమైన, సేవలు అందించాలని, ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 3 తేదీ నుండి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు పరిష్కారానికి రైతులు తమ దరఖాస్తులను ఇవ్వాలని కోరారు,అందుకు రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని , ప్రత్యేక హెల్ప్ డెస్క్, ఉద్యోగులను నియమించి దరఖాస్తు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు,దరఖాస్తు ఫారాలను ముందుగానే కేంద్రాలలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, హాజరు కానున్నట్లు తెలిపారు,ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రసంగం సిద్ధం చేయాలని సూచించారు,ప్రాంగణంలో శానిటేషన్, సౌండ్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలు షామియానాలు,చైర్స్, త్రాగునీరు, స్నాక్స్, డెకరేషన్స్, తదితర అంశాలు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు,జిల్లాలో వన మహోత్సవం నిర్వహణకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని, జిల్లాకు కేటాయించిన లక్ష్యం 50. లక్షల 13 వేల, 500 కాగా అన్ని విభాగాల వారు ఈ లక్ష్యాలను వారికి కేటాయించిన ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని తద్వారా జిల్లాను హరితవనంగా మార్చుటకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశాలలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దారులు, పాల్గొన్నారు.

---

# నేడు కామ్రేడ్ లింగయ్య 4వ వర్ధంతి వేడుకలు

**● భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం ● ప్రజా సమస్యలపై ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి**






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం వర్టూర్ గ్రామం శనివారం రోజున కామ్రేడ్ లింగయ్య 4వ వర్ధంతి సందర్భంగా వర్టూరు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో కార్యవర్గ సభ్యులు,పల్లె వెంకన్న,గ్రామ శాఖ సెక్రెటరీ సుదగాని వెంకన్న,సహాయక సెక్రెటరీ పల్లె శ్రీనివాస్, మాట్లాడుతూ... వర్టూరు గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు గట్టికొప్పుల లింగయ్య వర్ధంతి కార్యక్రమాన్ని జూన్ 1వ తేదీన మండల కమిటీ, గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని మండల స్థాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు హాజరై విజయవంతం చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా వారు కీర్తిశేషులు కామ్రేడ్ లింగయ్య, బడుగు బలహీన నిరుపేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా వారి వెన్నంటూ ఉండి, 1946-1951సంవత్సర మధ్య కాలంలో తన18 సంవత్సరాల వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం పొంది. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలతో గ్రామస్థాయిలో రైతు సభలను నిర్వహించి రైతులందరినీ సంఘటితం చేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా అహర్నిశలు పోరాటం చేశారని అన్నారు. పేద ప్రజలు ఆనాడు ఆరుగాలం కష్టపడి గ్రామాల్లో దుక్కి దున్ని వ్యవసాయం చేసి పంట పండిస్తే చేతికొచ్చే సమయంలో భూములపై అక్రమంగా భూషిస్తుల పేరిట, పన్నుల పేరుతో నిలువునా దోచుకుంటున్న నైజాం పాలకులపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘాలుగా ఏర్పాడి వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారు అని అన్నారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యునిగా అనేక ప్రజా సమస్యలపైన పోరాటం చేశారు.ఇదే వర్టూరు భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ గా, నీటి సంఘం చైర్మన్ గా ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. మా మధ్య ఆయన లేకపోయిన వారు పేదలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి అని ఆయన లేని భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు ఏర్పడిందని కామ్రేడ్ లింగయ్య స్ఫూర్తితోనే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సెక్రెటరీ సుదగాని వెంకన్న, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న,సహాయక కార్యవర్గ సభ్యులు పల్లె శ్రీనివాస్,కర్ర సిద్ధులు,నల్ల రాములు,గువ్వ వెంకన్న, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

---




# 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

**- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అవగాహన సదస్సు కమిషనర్ ఏ శైలజ**

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, మే31:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కమీషనర్ , డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్తముగా తేది :2 జూన్ నుండి 10 సెప్టెంబర్ 2025 వరకు 100 రోజుల కార్యక్రమ ము కొరకు ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అని కమిషనర్ ఏ శైలజ తెలిపారు. ఇట్టి ప్రణాళిక పై అవగాహన మరియు ఉద్దేశం నిమిత్తం మునిసిపల్ కమీషనర్ ఎ. శైలజా అవగాహన సదస్సు ఆర్ కన్వెన్షన్ హాల్ యందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు చెత్త నిర్వహణ, త్రాగు నీరు సమస్య, ఆస్తి పన్ను సమస్యలు,డ్రైనేజ్ సమస్యలు,వన మహోత్సవము, వీధి దీపాలు,దోమల నివారణ మరియు తదితర సమస్యలపై అన్ని డిపార్ట్మెంట్ మరియు విభాగముల సమన్వయముతో 100 రోజుల ప్రణాళిక లో చేపట్టడం జరుగుతుంది అని దీనికి గాను సమస్యల పై అంశాల వారిగా కాలనీ వారిగా నివేదించినచో సత్వరమే పరిష్కరిస్తామని తెలియచేసారు. ఇట్టి విషయములో అందరు సహకరించి 100 రోజుల ప్రణాళిక ను విజయవంతం చేయాలనీ కోరారు. కమీషనర్ శైలజా, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామ సుందర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవులు, అసిస్టెంట్ ఇంజనీర్ రాకేష్, రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ రెడ్డి, సంగీత, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, వార్డ్ ఆఫీసర్స్, వార్డ్ సూపర్వైజర్స్ కాలనీ అధ్యక్షులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



---

# ఆత్మకూరు మండలంలో నో టోబాకో డే సందర్భంగా ప్రజలకు అవగాహన

**● కలిపించిన ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే31:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు ,శనివారం నాడు మండల న్యాయ సేవ సంస్థ ఆత్మకూరు ఎం ఆధ్వర్యంలో, కాముని గూడెంలో ' నో టొబాకో డే 'కార్యక్రమంలో ప్యారాలిగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వినియోగం వివిధ రకాలుగా ఉంటుంది అని, సిగరెట్, బీడీ ,చుట్ట ,హుక్కా, పైప్ ,వేపింగ్ ,లాంటివి పొగపీల్చేవి. వీటికి తోడు జార్డ, ఖైని, నమేలే వాటి ద్వారా పొగాకులో ఉండే పోలోనియం, బెంజిన్ ,ఫార్మాలిడిహైడ్, వినైల్ క్లోరైడ్ ,విష పదార్థాల ద్వారా మానవుని మనుగడకే ప్రమాదంగా మారింది. ఇవే కాకుండా ఎన్నో రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉంది పొగాకు మానేదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, అని అవగాహన కల్పించుట జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్లకొండ అనసూయ, రాగటి ఎల్లమ్మ, భారతమ్మ, బోడె మాధవి, మాత జయమ్మ, మాద నరసమ్మ, మహేశ్వరి, రాగటి మాధవి ,బిసు లక్ష్మి, లోడి మనమ్మ, తదితరులు పాల్గొన్నారు.



---

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసిన షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు

**● కోర్టు లోపల బిటి రోడ్డు నిర్మాణం, కోర్టు రెండవ అంతస్తులో అదనపు బిల్డింగ్ నిర్మాణం కొరకై వినతిపత్రం ● సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 31:** షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఈరోజు ఉదయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కోర్టు ఆవరణలోని బీటీ రోడ్డు నిర్మాణం, మరియు కోర్టు రెండవ అంతస్తులో అదనపు కోర్టు బిల్డింగ్ నిర్మాణానికై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం ఇచ్చారు. వినతి పత్రం ఇవ్వగానే వెనువెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి డిఈ కి ఫోన్ చేసి పనుల నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్ కొటేషన్ వేయించి ప్రపోసల్ ఇవ్వాలని ఆదేశించారు. కొద్ది రోజుల్లోనే బిటి రోడ్డు వేయిస్తాను మాటిచ్చారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా పనులు చేయిస్తానని అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ గుండుబావి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ సమస్యలు విన్న వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు షాదనగర్ న్యాయవాదుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్న సహాయ కార్యదర్శి అంతరం నర్సింలు, లైబ్రరీ సెక్రటరీ బొమ్మగాళ్ల రమేష్ ఎక్స్ క్యూటివ్ సభ్యులు పబ్బే శ్రీశైలం, రేవల్లి విజయ్ కుమార్, పాత్లావత్ రూప్ సింగ్ పాల్గొన్నారు.



# నిరంతరం కార్మిక పక్షం సీఐటీయూ

**• జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**

**• సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 31:** నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికుల పక్షం ఉండేది సిఐటియు అని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ అన్నారు. శనివారం సిఐటియు కార్యాలయం ముందు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరించిన మండల కార్యదర్శి జమ్ముల శ్రీను జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్యక్రమాని ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ,కార్మికులు కష్టజీవుల కోసం 1970 మే 30న సిఐటియు ఏర్పడి సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులకు కూలి రేట్లు పెరగాలని జీతాలు పెరగాలని పని భద్రత కల్పించాలన్న, పని గంటలు తగ్గించాలన్న, పెట్టుబడి దార్ల బడా భూస్వాముల మెడలు వంచి కార్మికులకు అండగా ఉండే కార్మిక సంఘమే సిఐటియు అని అన్నారు. రోజురోజుకి కార్మికుల పైన ఎన్నెన్నో నిర్బంధాలు వచ్చినా ఎదురొడ్డి పోరాడినటువంటి సంఘమే సిఐటీయు అని ఆయన కొనియాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక చట్టాలను రద్దుచేసి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ఈ కార్మిక లేబర్ కోట్లకు వ్యతిరేకంగా సిఐడి ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు దేశమంతా తీవ్రతరం అవుతున్నా సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మెడలు వంశీ కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని జూన్ 9న కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ నాటి నుండి నీటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిఐటియు సంఘం ఎప్పుడూ కార్మికులకు తోడుగా ఉంటుందని, అలాగే కార్మిక ,కర్షకులు సంఘం బలోపేతానికి తోడ్పడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు. వెంకటేశ్వర్లు, యాకన్న, పాష, సురేష్, రవి, సైదులు, వెంకన్న, యాకయ్యలు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగకూ నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే31:** ఆయుష్మాన్ ఆరోగ్య మంత్రి నర్సంపేట నగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ కార్యక్రమం పై అవగాహన కల్పించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అరుణ్ వైద్యాధికారి మాట్లాడుతూ....పొగాకు వాడకాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంచడం, అలాగే పిల్లలను పొగాకు పరిశ్రమల ప్రభావం నుండి రక్షించడం మన సమాజానికి అత్యంత అవసరం. పొగాకు వాడకం వల్ల ప్రతి ఏడాదీ కోట్లాది మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఇది పూర్తిగా నివారించి మరణాలు లేకుండా చేయాలని తెలియజేశారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ... పొగాకు వాడకాన్ని నియంత్రించడంలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు,ఆరోగ్య నిపుణులు, ఉపాధ్యాయులు, ప్రతి పౌరుడు కలిసికట్టుగా పనిచేయాలి. ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదు, ఒక సామాజిక బాధ్యత కూడా. పొగాకు వాడకం వాడేవాళ్లకే కాకుండా వారి కుటుంబాలకు కూడా హానికరం అని అన్నారు. దీనిని వాడడం వలన నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, హార్ట్ ఎటాక్, పక్షవాతము, జ్ఞాపకశక్తి లోపించడము, గర్భిణీ స్త్రీలలో గర్భస్రావాలు జరగడం, కడుపులోని బిడ్డ ఎదుగుదల లేకుండా పుట్టడం ,అంగవైకల్యంతో పుట్టడము, వైవాహిక జీవితానికి ఆటంకం ఏర్పడడం మొదలగు అనార్థాలకు ప్రధాన కారణము ఈ పొగాకును వినియోగించడమే అని తేలినది. కాబట్టి దీనికి దూరంగా ఉండి ప్రజలంతా ఆరోగ్య సమాజానికి పునాదులు వేయాలని కోరినారు. పొగాకు లేని సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, పల్లెదవ ఖానా డాక్టర్ భావన, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు రాణి, సరోజన, పండరి భాయ్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీవాణి, అరుణ, వసుందరా ,రాజమణి, అరుణ, రజిత, జామిన్ మల్లారెడ్డి, ఆశ కార్యకర్తలు సరోజన, కోమల, రమ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నుండి వచ్చే మురికినీరుతో బొమ్మకల్ పంట పొలాలకు,భూగర్భ జలాలకు తీవ్ర నష్టం కలుగుతుంది

**• మురికి నీరును మళ్ళించడానికి చర్యలు తీసుకోండి,డ్రైనేజీ సిస్టం,సిసి రోడ్డు ఏర్పాటు చేయండి ... • కేంద్ర మంత్రి బండి సంజయ్, మున్సిపల్ కమిషనర్ ను కలిసి గోడును విన్నవించిన బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ...**



**తొలి అక్షరం/కరీంనగర్,మే31:** కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు మానేరు వాగులోకి మళ్ళించడంతో తీవ్రసమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా వాగు సమీపాన ఉన్న బొమ్మకల్ ప్రాంత రైతులు పంట నష్టపోయే పరిస్థితులు తలెత్తయని, భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపిటిసి దాడి సుధాకర్ శనివారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ , కరీంనగర్ మున్సిపల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కరీంనగర్ పట్టణంలోని అనేక ప్రాంతాలలోని మురికి నీరు పూర్తిగా మానేరు వాగులోకి వస్తుందని, దీంతో మురికి నీరంతా వాగులోనే నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. వాగు సమీపాన పంట పొలాలు కలిగిన రైతులు కుంటలుగా మారిన మురుగునీరు మీదుగా నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలోని మురికినీరు వాగులోకి ఇంకిపోవడంతో పంట పొలాల బావులు, బోర్ల నుండి వచ్చే నీరు కూడా కలుషితమై దుర్గంధంతో వస్తున్నాయని, దీంతో పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మకల్ ప్రాంతం భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని , దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణం నుండి వాగులోకి వస్తున్న మురికి నీరును మళ్ళించడానికి తగిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి, ఇక్కడి ప్రాంతంలో రైతులు తమ పొలాలకు వెళ్లడానికి సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను బొమ్మకల్ ప్రాంత ప్రజల పక్షాన మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ఈ సందర్భంగా కోరారు.

# మహారాణి అహల్యబాయి హెూల్కర్ జయంతిని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...

**• దేవాలయాలు,చారిత్రక కట్టడాలు, ధర్మశాలలను నిర్మించిన మహారాణి అహల్య బాయి హెూల్కర్: మాజీ మేయర్ సునీల్ రావు...**

**తొలి అక్షరం/కరీంనగర్,మే31:** మహారాణి అహల్య బాయి హెూల్కర్ 300 వ జయంతిని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ నుండి కరీంనగర్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రోజున ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి నాయకులు , మాజీ మేయర్ సునీల్ రావు మహారాణి అహల్య బాయి జయంతి సందర్భంగా వారికి బిజెపి వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. అహల్య బాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. అహల్య బాయి 1767 నుండి 1795 వరకు 28 సంవత్సరాలు మాల్వాను పాలించారన్నారు. తన పాలనలో, 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు, భారతదేశమంతటా అనేక దేవాలయాలు, సత్రాలు, ధార్మిక కేంద్రాలు, చారిత్రక కట్టడాలను దాదాపుగా 157 పుణ్య తీర్థాలలో, ప్రసిద్ధి క్షేత్రాలలో కేంద్రాలు ఏర్పాటుచేసిన ఘనత అహల్య భాయి హెూల్కర్ ది అన్నారు. ఆక్రమణదారులచే ధ్వంసం చేయబడిన అనేక ఆలయాలను పునరుద్ధరించారని, అందులో ముఖ్యంగా కాశీ విశ్వేశ్వర ఆలయం, సోమనాథ్, కేదార్నాథ్, గయా, ప్రయాగ, శ్రీశైలం, రామేశ్వరం, పూరి జగన్నాథ్, బద్రీనాథ్, నాసిక్ లాంటి అనేక పుణ్యక్షేత్రాల తో పాటు అనేక దేవాలయాలు ఉన్నాయన్నారు. వేల సంఖ్యలో దేవాలయాలు పునర్ నిర్మించినప్పటికీ మహారాణి అహల్య బాయి ఆదర్శమైన విరాడంబరమైన వ్యక్తిగత జీవితాన్ని గడిపారని అవునా పేర్కొన్నారు. మహారాణిగా మహేశ్వర్ లోని కూటలో కాకుండా చిన్న నివాసంలో నివసించేదని, నేలపై పడుకునేదని, నిత్యం శివనామ స్మరణ చేసిన వారిని తెలిపారు.





## ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**తొలి అక్షరం/హన్మకొండ, మే 31:** హన్మకొండ డి సి ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన తోట శ్రీనివాస్ ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మానోత్సవ కార్యక్రమం హన్మకొండ సుబేదారి లోని రాధా గార్డెన్స్ నందు శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేశినేని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి అక్షరం/హనుమకొండ, మే 31 :** దేశినేని హనుమంతరావు లాంటి ప్రాణ స్నేహితుణ్ణి కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఆయన మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గత 35 ఏళ్లుగా నాకు అన్ని విధాలా తోడుగా నిలబడిన హనుమంతరావు గారు ఇక లేడు అనే విషయాన్నీ జిర్ణించుకోలేక పోతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ బంధం స్నేహ బంధంగా మారి, కుటుంబ బంధంగా ఎదిగి నిత్యం నా శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం నాకు వ్యక్తిగతంగా తీరనిలోటని అన్నారు. హనుమంతరావు గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో వారికీ మనోధైర్యాన్ని ప్రసాధించాలని, హనుమంతరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

## సిమెంట్ బ్రేకర్స్ యంత్రాలను పంపిణీ చేసిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్



**తొలి అక్షరం/కరీంనగర్, మే 31:** కరీంనగర్ లోని ఆదర్శనగర్ లో గత సంవత్సరం అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గుడిసెలు మరియు సిమెంట్ బ్రేకర్స్ యంత్రాల బాధితులకు ఈ రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గం ఎంపి బండి సంజయ్ కుమార్ ఎంపీ ల్యాండ్స్ నుండి కొనుగోలు చేసిన సిమెంట్ బ్రేకర్స్ యంత్రాలను కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి పలువురికి పంపిణీ చేసారు.

